మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## మురుగునీటి సమస్య పరిష్కరించండి



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 111 | మంగళవారం | 07 - 10 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## సీజేఐపై షూ విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాది

- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇలాంటి ఘటనలు తనను భయపెట్టలేవన్న జస్టిస్ గవాయ్



మన గళం, న్యూఢిల్లీ : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఈరోజు సంచలన ఘటన చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయ వాది దాడికి యత్నించాడు. ఓ కేసు విచారణ జరుగుతుండగా సీజేఐ జస్టిస్ గవాయ్ పైకి తన షూ విసిరేందుకు ప్రయత్నించాడు. నిందితుడి ప్రయత్నాన్ని సహచర నాకయవాదులు అడ్డుకున్నారు. 2 లో..



## ఢిల్లీ ఎర్రకోట రంగు మార్పు

- కాలుష్యం కారణంగా నల్లగా మారుతున్న గోడలు
- 'బ్లాక్ క్రస్ట్స్' వల్లే సమస్య అని తేల్చిన అధ్యయనం
- వాహన, పారిశ్రామిక కాలుష్యమే ప్రధాన కారణం
- కట్టడం పటిష్ఠతకు ముప్పు అని నిపుణుల హెచ్చరిక

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీకి తలమానికంగా నిలిచే చారిత్రక ఎర్రకోట తన సహజ సౌందర్యాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉంది. నగరంలోని తీవ్ర వాయు కాలుష్యం కారణంగా 17వ శతాబ్దపు ఈ అద్భుత కట్టడం తన ఎర్రటి రంగును కోల్పోయి నల్లగా మారుతోంది. భారత్-ఇటలీ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ 2 లో..

## ప్రధాని మోదీని స్ఫూర్తిగా తీసుకోవాలి

- మోదీ ఖ్యాతిని దశ,దిశలా వ్యాపింపజేయాలి
- భాజపాను తిరుగులేని శక్తిగా చేయాలి
- అనితర సాధ్యమైన పదవికే వన్నె తేవాలి
- కార్యక్షేత్రంలో సునీల్ రెడ్డికి సాటి లేరు
- రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీ.వి.ఎన్. మాధవ్



(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : ప్రధాని మోదీని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర బిజెవైఎం నూతన అధ్యక్షుడు ఎస్.సునీల్ రెడ్డి పార్టీ కోసం అహరహం శ్రమిస్తూ,ప్రధాని మోదీ ఖ్యాతిని దశ,దిశలా వ్యాపింపజేసేలా పని చేయాలని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీ.వి.ఎన్.మాధవ్ ఆకాంక్షించారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు,బలోపేతానికి అనుక్షణం తపిస్తూ, పార్టీని తిరుగులేని శక్తిగా మార్చే దిశగా తన వంతు బాధ్యతను సమర్థవంతంగా పోషించాలని ఆయన కోరారు. సోమవారం కర్నూలు నగరంలోని స్థానిక ఎస్వీ కాంప్లెక్స్ ఎదుట నున్న బి.ఏ.ఎస్.ఫంక్ష న్ హాల్ లో రాష్ట్ర బిజెవైఎం నూతన అధ్యక్షుడిగా సునీల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు నగరంలోని మౌర్యా ఇన్ హోటల్ నుంచి ప్రమాణ స్వీకారోత్సవ ర్యాలీ జరిగింది. ముందుగా రాజవిహార్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. అనంతరం ర్యాలీ కిడ్స్ వరల్డ్,పాత కంట్రోల్ రూం,చిన్న పార్క్‌ల మీదుగా బి.ఏ.ఎస్.ఫంక్షన్ హాల్ ను చేరింది. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా భాజపా అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ అనితర సాధ్యమైన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్ష పదవికే వన్నె తెచ్చేలా సునీల్ రెడ్డి వ్యవహారశైలి సాగాలన్నారు. చూసేందుకు బక్క పలుచగా ఉన్న సునీల్ రెడ్డి కార్యక్షేత్రంలో కాలిడితే..తనకు సాటి మరెవ్వరూ రాలేరని ఆయన కొనియాడారు. జీఎస్టీ నిబంధనల సడలింపు,రక్షణ



రంగంలో సైనిక విన్యాసాలు,ప్రజోపయోగ పథకాల అమలుతో దేశ ఖ్యాతిని ప్రపంచ 2 లో..

## ఎంబీబీఎస్ విద్యార్థినిపై అత్యాచారం

మన గళం, న్యూఢిల్లీ : ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థిని సహ విద్యార్థిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫ్రెండ్‌షిప్ పేరు తో హోటల్‌కు రప్పించి డ్రగ్స్ ఇచ్చి తనపై అత్యా చారం చేశాడని ఆరోపించింది. దీంతో పోలీసులు కేసు నమోదు



2 లో..

## దక్షిణ చైనా సముద్రంలో ఐఎన్ఎస్ సహ్యాద్రి మోహరింపు

మన గళం, న్యూఢిల్లీ : భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి దక్షిణ చైనా సముద్రంలో మోహ రిస్తున్నారు. గడిచిన రెండు వారాల్లో.. ఆ వివాదాస్పద జలాల్లో భారతీయ యుద్ధ నౌక సంచరించడం ఇది రెండో



2 లో..

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- అక్టోబర్ 16 న నరేంద్ర మోడీ... ఉమ్మడి కర్నూలు జిల్లాకు రాక
- అధికారులు సమన్వయంతో పకడబ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్





మనగళం, కర్నూలు సిటీ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటన ను విజయ వంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు. అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధాని పర్యటిస్తారని, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సోమవారం నగరం లోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ప్రధాన మంత్రి పర్యటనపై మంత్రులు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 3 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, జీఎస్టీ సంస్కరణలు, జిల్లా అభివృద్ధి గురించి సమావేశంలో వివరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టా త్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారని మంత్రి తెలిపారు. కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2 లో..



# సీజేఐపై షూ విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాది

అతడిని కోర్టు హాల్ బయ టకు లాక్కెళ్లారు. అనంతరం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. సాక్షాత్తూ అత్యున్నత న్యాయస్థానంలోనే జరిగిన ఈ ఘటన సంచలనంగా మారి ంది. ప్రధాన న్యాయమూర్తి ఓ కేసు విచారిస్తుండగా ఓ న్యాయవాది డయాస్ వద్దకు వెళ్లి తన షూ తీసి జస్టిస్ గవాయ్ పైకి విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్త మైన సెక్యూరిటీ సిబ్బంది ఆ న్యాయవాదిని అడ్డుకున్నారు. ఇతర న్యాయ వాదులతో కలిసి అతడిని బయటకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో సనాతన ధర్మాన్ని సీజేఐ అవమానించాడని సదరు న్యాయవాది నినాదాలు చేశాడు. ఇలాంటి వాటికి తాను భయపడనని పేర్కొన్న సీజేఐ జస్టిస్ గవాయ్... తర్వాత యథావిధిగా విచారణను కొనసాగించారు.

# ఢిల్లీ ఎర్రకోట రంగు మార్పు



ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని విషపూరిత గాలి ఎర్రకోట రాతి గోడలను రసాయనికంగా దెబ్బతీస్తోందని ఈ పరిశోధన తేల్చి చెప్పింది. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ రంగం నుంచి వెలువడే ధూళి కణాలు గాలిలో కలిసి కోట గోడలపై పేరుకుపోతున్నాయి. దీనివల్ల 'బ్లాక్ క్రస్ట్' (నల్లటి గట్టి పొరలు) ఏర్పడుతున్నాయి. ఈ పొరలలో జిప్సం, క్వార్ట్జ్‌తో పాటు సీసం, రాగి, జింక్ వంటి ప్రమాదకరమైన భార లోహాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2021 నుంచి 2023 వరకు సాగిన ఈ అధ్యయన వివరాలను జూన్ 2025లో 'హెరిటేజ్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. ఈ నల్లటి పొరలు కేవలం కట్టడం రంగును మార్చడమే కాకుండా, దాని పటిష్టతను కూడా దెబ్బతీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను ఇలాగే వదిలేస్తే, గోడలపై ఉన్న సున్నితమైన, అపురూపమైన శిల్పకళ శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రకోటకే కాకుండా ఢిల్లీలోని హుమాయున్ సమాధి వంటి ఇతర చారిత్రక కట్టడాలకు కూడా భవిష్యత్తులో ఇదే ముప్పు పొంచి ఉందని అధ్యయనం స్పష్టం చేసింది. అయితే, ఈ నష్టాన్ని నివారించడానికి కొన్ని పరిష్కార మార్గాలు ఉన్నాయని పరిశోధకులు సూచిస్తున్నారు. ఈ నల్లటి పొరలు ఏర్పడటం ప్రారంభ దశలో ఉన్నప్పుడే వాటిని సురక్షితంగా తొలగించడం ద్వారా రాతికి జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తరచూ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టడం, రాళ్లకు రక్షణ పూతలు వేయడం ద్వారా ఈ చారిత్రక సంపదను కాపాడుకోవచ్చు అని అధ్యయనంలో పేర్కొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినిపై అత్యాచారం

చేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్‌కు చెందిన 18 ఏళ్ల యువతి ఢిల్లీలోని బాబా సాహెబ్ అంబేద్కర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్నది. కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లో ఆమె నివసిస్తున్నది. కాగా, తోటి మెడికల్ స్టూడెంట్ అయిన 20 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 9న స్నేహం పేరుతో ఆదర్శ్‌నగర్‌లోని హెూటల్‌కు తనను రప్పించాడని ఆ యువతి తెలిపింది. హెూటల్ రూమ్‌లో తనకు మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తన ఫొటోలు తీసి, వీడియో రికార్డ్ చేసి బెదిరిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# దక్షిణ చైనా సముద్రంలో ఐఎన్ఎస్ సహ్యాద్రి మోహరింపు

సారి. ప్రస్తుతం ఐఎన్ఎస్ సహ్యాద్రి మూడు రోజుల పాటు మలేషి యాలో ఉన్నట్లు నేవీ ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ చైనా సముద్రంలో ఈస్టర్న్ ఫ్లీట్ ను డిప్లాయ్ చేస్తున్నారని, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో కూడా యుద్ధ నౌకల మోహరింపును బలపేతం చేస్తున్నట్లు నేవీ పేర్కొన్నది. ఐఎన్ఎస్ సహ్యాద్రి బాధ్యతాయుతంగా ఆపరేషనల్ డిప్లాయ్‌మెంట్‌లో పాల్గొన్నదని, ఇండో–పసిఫిక్ సముద్ర ప్రాంతంలో సెక్యూర్టీ భాగస్వామి బాధ్యతలను నిర్వర్తిస్తు న్నట్లు నేవీ పేర్కొన్నది. రెండు వారాల క్రితమే మరోయుద్ధ నౌక ఐఎన్ఎస్ నిస్తార్ ఇండో పసిఫిక్ రీచ్‌లో పాల్గొన్నది. పది రోజుల పాటు ఆ ఈవెంట్ జరిగింది. సింగపూర్ వేదికగా జరిగిన పసిఫిక్ రీచ్ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశ నౌకలు కూడా పాల్గొన్నాయి. దక్షిణ చైనా సముద్ర జలాలపై చైనా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నది. అయితే మలేషియాతో పాటు మరో అయిదు దేశాలు ఆ జలాలపై చైనాతో గొడవపడుతున్నాయి. ద్వైపాక్షిక ప్రయోజనాల దృష్ట్యా.. ప్రాం తీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నట్లు నేవీ పేర్కొన్నది. గైడెడ్ మిస్సైల్ స్టీల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ సహ్యాద్రి గతంలో రెండు సార్లు మలేషియాకు వెళ్లింది. గుడ్‌విల్ మిషన్‌లో భాగంగా 2016లో పోర్ట్ క్లాంగ్‌కు వెళ్లింది.



# ప్రధాని మోదీని స్ఫూర్తిగా తీసుకోవాలి





వ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత ఒక్క ప్రధాని మోదీకే చెల్లిందన్నారు. 2047 కంతా దేశాన్ని ఓ వికసిత భారత్ గా చేసేందుకు, ఆర్థికంగా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు పార్టీ నేతలంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జి.వెంకటేష్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, ఏబివిపి, బిజెవైఎంలతో కలిసి ఓ టీంగా వెంకయ్యనాయుడు లాంటి నేతలతో తాము గతంలో పని చేశామన్నారు. ఆ ఫలాలు నేడు సునీల్ రెడ్డికి పదవి రావడం రూపంలో ఫలిస్తున్నాయన్నారు. కార్యకర్తలు లేకుంటే పార్టీయే లేదన్నారు. అలాంటి కార్యకర్తలకు అండ,దండగా ఉండాలని, వారి శ్రేయస్సుకు ప్రాధాన్య మివ్వాలన్నారు. రాయలసీమ వెనుకబాటుతనం పోయేం దుకు ప్రత్యేక హెూదా కోరారని, ప్రధాని మోదీ స్పెషల్ గ్రాంట్ ను అందజేశారన్నారు. అందువల్లనే పరిశ్రమలొ చ్చాయన్నారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలో,అత్యంత వెనుకబడిన మంత్రాలయం మండలా నికి చెందిన ఎస్.సునీల్ రెడ్డికి బిజెవైఎం రాష్ట్ర అధ్యక్ష్య పదవి రావడమన్నది ఓ ప్రత్యేకమైన సందర్భమన్నారు. ఒక్క బిజెపికే ఇలాంటి సాహసోపేతమైన చర్యలు తీసుకోవడం సాధ్యమన్నారు. రాయలసీమ వెనుకబాటు తనాన్ని,అణచివేత ధోరణులను స్వయంగా చూసిన సునీల్ రెడ్డి భాజపాలో ఓ పెద్ద నేతగా ఎదుగుతాడన్న నమ్మకం తనకుందన్నారు. సునీల్ రెడ్డి లాంటి నేత అవసరం పార్టీకి ఉందన్నారు. దేశంలో యువత భాజపా వైపు,ప్రధాని మోదీవైపు చూస్తుందని, యు వత పెద్ద ఎత్తున భాజాపా వైపు ఆకర్షితులయ్యే విధంగా సునీల్ రెడ్డి పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర బిజెవైఎం నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.సునీల్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ప్రకటించాక కొంత ఆందోళనకు గురయ్యాయన్నారు. అయితే గతంలో ఏబివిపిలో పని చేసిన అనుభవం తనకున్న క్రమంలో పార్టీ పెద్దల సహకారంతో తనకిచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ,పార్టీ కోసం పని చేస్తామన్నారు. తనలాంటి సాధారణ వ్యక్తికి పదవి నివ్వడం ఒక్క భాజపాకే సాధ్యమన్నారు. బిజెపి జెండాను,ప్రధాని మోదీ అజెండాను గ్రామస్థాయిలో ఇంటింటికీ చేరవయ్యేలా చేస్తామన్నారు. కార్యక్ర మంలో భాజపా నేతలు విష్ణువర్ధన్ రెడ్డి,రమేష్ నాయుడు,నరసింహారెడ్డి, శ్రీశైలం దేవస్థాన ఛైర్మన్ పోతుగంటి రమేష్ నాయుడు,అంకాల్ రెడ్డి,పరకాల సురేష్, పురుషోత్తం రెడ్డి,మురళీ రెడ్డి,నీలకంఠ, తదితరులు పాల్గొన్నారు.







# ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

మాట్లాడుతూ ప్రధాని పర్యటన విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. వేదిక, బస్సుల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సభ నిర్వహణకు వీలుగా రోడ్ల కనెక్టివిటీ పెంచే విధంగా చూడాలని ఎస్ ఈ లను ఆదేశించారు. పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బహిరంగ సభ నిర్వహణ లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సభను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో ఉమ్మడి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేస్తామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థ సారధి తదితరులు సభ విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. బస్సుల పార్కింగ్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పాణ్యం, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు సూచించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు డా. ఏ .సిరి, రాజకుమారి గణియా ప్రధాని పర్యటన ఏర్పాట్ల గురించి మంత్రులకు వివరించారు. అనంతరం సభ నిర్వహణ ప్రదేశాలను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించారు. గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ కు వీలును పరిశీలించారు.

**– సభ నిర్వహణ ప్రదేశాలను పరిశీలన**

అనంతరం గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ ప్రదేశాల వద్దకు మంత్రులు, అధికారులు వెళ్లారు. స్థలం ఏ మాత్రం అనువుగా ఉంటుదనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించామన్నారు. దేశ వ్యాప్తంగా జీఎస్టీ లో అనేక కొత్త రిఫార్మ్స్ (సంస్కరణలు) తీసుకొని వచ్చి, పేదవారికి దాదాపుగా 2 లక్షల కోట్ల రూపాయల భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గాయన్నారు. సామాన్యుడు వాడే వస్తువుల ధరల నుండి మధ్య తరగతి వారు వాడే ఫ్రిడ్జ్, ఏసీ ల మీద కూడా ధరలు తగ్గించడం జరిగిందన్నారు. సామాన్యుడి మీద భారం తగ్గించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందన్నారు. జీఎస్టీ ధరల తగ్గింపు ద్వారా దేశంలోని, రాష్ట్రంలోని ప్రతి ఒక కుటుంబానికి లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్ఎల్సీలు బిటి నాయుడు, బీద



రవిచంద్ర, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, డి సి ఎం ఎస్ ఛైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, టీడీపీ పార్టీ మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ పార్టీ ఆలూరు ఇంచార్జి జ్యోతి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు,బిజెపి, జనసేన కో ఆర్డినేటర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు రంగాల్లో టాటా గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా గ్రూప్‌కు చెందిన వివిధ కంపెనీల సీఈవోలు, ఎండీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఈ నెలలో విశాఖపట్నంలో జరగనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని చంద్రశేఖరన్‌ను మంత్రి లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టగల ప్రాజెక్టులపై రంగాలవారీగా సమగ్ర ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. విశాఖపట్నాన్ని తూర్పు తీరంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, అక్కడ టాటా ఎల్క్సి రీజనల్ ఆఫీస్ లేదా ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. అలాగే, సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ఆధారిత టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరో కీలక ప్రతిపాదనగా, టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్) యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో శ్రీసిటీలో టాటా ఆటోకాంప్ ద్వారా ఈవీ విడిభాగాలు, అధునాతన కంపోజిట్ తయారీ యూనిట్లను స్థాపించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, రక్షణ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్ పై ప్రచారం






మనగళం, కర్నూలు సిటీ : 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై జిల్లా అధికారులు సోమవారం ప్రచారం చేశారు. జిల్లా క్రీడా మైదానం, జిమ్ సెంటర్, యోగ సెంటర్, సెలూన్ లలోని వినియోగదరులకు నూతన జీఎస్టీ స్లాబు లపై సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్స్ రామకృష్ణ తదితర అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య, వ్యక్తిగత బీమా లపై జీఎస్టీ ఉండదని, యోగ, జిమ్ సెంటర్ల లో చెల్లించే రుసుములు, క్రీడా సామాగ్రి పై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించారాని చెప్పారు. ఈ మేరకు వినియోగ దారులకు డబ్బు ఆదా అవుతుందన్నారు. నూతన జీఎస్టీ స్లాబ్ లపై వివరాల కరపత్రాలు పంపిణీ చేసారు. కర్నూలు నగరములో ఎస్ జె కాంప్లెక్స్ నందుగల బీట్స్ జిమ్ సెంటర్, వెంకటరమణా కాలనీలో వెంకటేశ్వరస్వామి గుడి ప్రాంగణంలోని యోగా సెంటర్, మౌర్యఇన్ హొటల్ ప్రాంగణం, సెలూన్ బిర్లా కాంపౌండ్ లోని ఫిట్ ప్యాక్ జిమ్ సెంటర్ లలో అధికారులు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# మురుగునీటి సమస్య పరిష్కరించండి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : మురికినీటి సమస్య పరిష్క రించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సీపీఎం నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య వినతి పత్రం సమర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు మండలం గొందిపర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ప్రధాన రహదారి, రాములవారి గుడి దగ్గర కుంటను తలపించే విధంగా మురికినీళ్లు ఆగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ వాసులకు జిల్లా పరిషత్తు హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్ర, శ్రీరాములు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఏరి దాసు, కృష్ణ మునిస్వామి పాల్గొన్నారు.

# నేడు పర్లలో అంగరంగ వైభవంగా వాల్మీకి జయంతి

మన గళం,కల్లూరు : మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కల్లూరు మండలం పర్ల గ్రామంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని వాల్మీకి సంఘం నేతలు నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. మొదటి సారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో కల్లూరు మండల వాల్మీకి సంఘ నాయకులు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. వాల్మీకి సోదరులంతా ఈ కార్యక్రమానికి బంధు,మిత్ర సపరివారంగా హాజరై విజయవంతం చేయాలని కల్లూరు మండల వాల్మీకి సంఘ అధ్యక్షుడు పర్ల శివ పిలుపునిచ్చారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం



మనగళం, కర్నూలు క్రైం : ఉద్యోగాలు ఇప్పిస్తాం... అంటూ జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. అదేవిధంగా సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, అత్యాసకపోయి మోసపోవద్దన్నారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుంచి వినతులు స్వీకరించిన ఎస్పీ విచారించి చట్టపరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేశారు...**

రైల్వే శాఖ లో గవర్నమెంట్ ఉద్యోగం లేదా మైక్రో సాఫ్ట్ వేర్ లో ప్రవేట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి హైదరాబాద్ కు చెందిన విజయభాస్కర్ రూ . 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ కి చెందిన దినేష్ నాయుడు ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకాలతో నకిలీ భూమి పట్టా ఇచ్చి రూ. 10 లక్షలు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వడం లేదని, మోసానికి పాల్పడి కుమ్మరి విజయలక్ష్మి, రాముడు , ఏజెంట్ చిలక రాజశేఖర్ ల పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు, ఏ .క్యాంప్ వాసి ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. కర్నూల్ రాజ్ విహార్ సెంటర్లో లాడ్జి లీజు తీసుకున్నాను. గడువు ముగియకముందే ఖాళీ చేయించారు. ఫర్నిచర్, వస్తువులు బలవంతంగా తీయించారు. నాకు రావలసినవి ఇప్పించగలరని కర్నూలు, వాసవి నగర్ కు చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. పెదపాడు కు చెందిన గిడ్డయ్య రూ. 5 లక్షలు తీసుకొని ఇవ్వడం లేదని, 8 సంవత్సరాల నుండి పక్షవాతంతో ఉన్నానని , కోర్టు నుండి ఉత్తర్వులు వచ్చినా కూడా స్పందించడం లేదని కర్నూల్ కొత్తపేటకు చెందిన జె . లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మా భూమిని సాగు చేసుకుంటూ మోసం చేస్తున్న నాగరాజు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని హొలగుంద మండలం, పెద్ద హ్యాట గ్రామానికి చెందిన సతీష్ ఫిర్యాదు చేశారు. చిన్న కుమారుడు రసూల్ అహ్మద్ తన ఆస్తి , బంగారం, డబ్బులు తీసుకొని బయటకు గెంటారని, న్యాయం చేయాలని కర్నూల్ పెద్ద మార్కెట్, కోట వీధికి చెందిన హుస్సేన్ బి ఫిర్యాదు చేశారు. పెదపాడు గ్రామ%శీ% దగ్గర ఉన్న హరికృష్ణ నగర్ లోని మా ప్లాట్ లో వేరే వ్యక్తులు రాళ్లు పాతి మోసం చేస్తున్నారని, న్యాయం చేయాలని కర్నూల్, ఆదిత్య నగర్ కు చెందిన లక్ష్మీరెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# అర్జీలను నాణ్యతతో పరిష్కరించండి

**- జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : బాధితుల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారన్నారు. గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అజయ్ కుమార్, అనురాధ, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి , ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో ఉపశమనం



**- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశవ్యాప్తంగా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయని, ఇది ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ అన్నారు . సోమవారం ఆయన నాగిరెడ్డి కాలనీ, టెలికాం నగర్ కాలనీల్లో వాణిజ్య దుకాణాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపుతో ప్రజల పొదుపు గణనీయంగా పెరుగుతుందని, గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ వ్యవస్థను ఇప్పుడు రెండు స్లాబులకు సరళీకరించడం వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కింద 47 శాతం నిత్యావసర వస్తువులు పన్ను మినహాయింపు పొందడం సాధారణ ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. సబ్బులు, షాంపూలు, బ్రష్‌లు, పేస్ట్‌లు, చీపురులు, పప్పులు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి వస్తువులపై పన్ను రద్దుతో ప్రతి కుటుంబానికి నెలకు రూ.5,000 నుంచి రూ.20,000 వరకు పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. అలాగే మొబైల్‌ఫోన్లు, టెలివిజన్లు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్‌లు వంటి వస్తువుల ధరలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు. జీఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించే పన్నులను రహదారులు, రైల్వేలు, మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తోందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి ప్రవహించనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్వోలు జునైద్, వాజిద్, ఆర్ఐ రాజు, రసూల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి



**- డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్**




మనగళం, కర్నూలు సిటీ : వైద్యులు సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ సూచించారు. సోమవారం డీ.యం.ఇ స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సందర్శనకు కర్నూలు కు విచ్చేసిన సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఛాంబర్ లో అన్ని విభాగాల అధిపతులతో ముఖ్య అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు పనిచేస్తున్నా సాంకేతికంగా ప్రజెంట్ చేయలేకపోతున్నారన్నారు. ప్రతి కేసు కు ఆయుష్మాన్ భారత్ ఐడి నమోదు పూర్తి స్థాయిలో చేయడం లేదని, దీంతో చేసిన పని కూడా సాంకేతికంగా చూపించ లేక పోతున్నామని విచారం వ్యక్తం చేశారు. కేసు విషయంలో ప్రతి సాంకేతిక అంశాన్ని మరువకుండా నమోదు చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. కాలేజి లో డిపార్ట్మెంట్ వారీగా ప్రొఫెసర్ అసోసియేట్ అసిస్టెంట్ పోస్టుల వేకెన్సీ లిస్ట్ పంపాలని త్వరలో అన్ని పూర్తి చేస్తామన్నారు. సర్జరీ విభాగపు వైద్యులు పని విషయంలో ఇప్పటికే టార్గెట్ కంటే ఎక్కువగా అచ్యుమెంట్ సాధించామని, లాప్రోస్కోపిక్ పరికరాల ఆవశ్యకత వుందని తెలుపగా త్వరలో ఏర్పాటు కు కృషి చేస్తామన్నారు. ఏ.డి.యం.ఈ , మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నర్సమ్మ మాట్లాడుతూ డీఎంఇ గారు ఇక్కడే వైద్య బోధకుడిగా పనిచేసి రాష్ట్రస్థాయి డీఎంఈ పదవి అలంకరించి మొట్టమొదటిసారిగా కాలేజీకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం డి.యం.ఇని ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్స్ విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్,డా. హరిచరణ్, డా. రేణుకాదేవి, డా. విజయనంద్ బాబు, డా. సింధియా శుభప్రద తో పాటు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# జీఎస్టీపై అవగాహన ప్రదర్శనను ప్రారంభించిన జేసీ






మనగళం, కర్నూలు సిటీ : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తగ్గించిన జీఎస్టీ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సూచించారు. సోమవారం ఉదయం బళ్ళారి చౌరస్తా దగ్గర ఎస్.ఏ.పీ క్యాంప్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ తగ్గింపు ప్రదర్శనను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్, ట్రాక్టర్ , మోటార్ సైకిల్ , స్కూటీ, ఔషధ స్టాల్ , బుక్ స్టాల్ , ఎలక్ట్రానిక్ గూడ్స్, టూత్ పేస్ట్ ,బ్రష్ ,షాంపు ఆయిల్ , మొదలగు స్టాల్స్ ను పరిశీలించి ఒక్కో స్టాల్ నందు ఎంత శాతం జీఎస్టీ తగ్గిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అక్కడ చేరిన వారితో మాట్లాడుతూ.... పెన్సిల్ , ఎరేజర్ , క్రేయాన్స్ , గ్లోబ్ , బుక్స్ , మ్యాప్స్ పై అంతకుమునుపు ఉన్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేసి ఇప్పుడు ఏమీ లేకుండా చేశారని, కొన్ని మోడల్ కార్లపై రూ. 46,500 నుండి రూ. 1,29,000 వరకు జిఎస్టి భారం తగ్గిందని, ట్రాక్టర్లు పై 52,000 పైగా, వివిధ రకాల మోటార్ సైకిళ్లు , స్కూటర్ లపై రూ. 5,500 నుండి రూ.12,300 రూపాయల వరకు జీఎస్టీ భారం తగ్గిందన్నారు. పాలు మొదలగు ఆహార పదార్థాలు, వంట పాత్రలపై 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని, హెయిర్ ఆయిల్స్, షాంపూ మొదలగు వాటిపై 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని, టూత్ పేస్ట్ బ్రష్ లపై 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని, టీవీలు, ఫ్రిడ్జ్ , వాషింగ్ మిషన్ , ఏసీలపై 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించారని వివరించారు. ఈ తగ్గింపు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ నీరజ, జిల్లా సప్లై అధికారి రాజా రఘువీర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై వెంకట రాముడు, ఎస్ఏపీ క్యాంపు డీఎస్పీ మహబూబ్ బాషా, అపోలో మెడికల్ సిబ్బంది, ట్రాక్టర్, కార్, మోటార్ సైకిల్ షోరూం ప్రతినిధులు, బుక్ స్టాల్, వివిధ వ్యాపారస్తుల యాజమాన్యాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి



**– నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాటికాపరులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలి



మనగళం, కర్నూలు సిటీ : స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల వృత్తిని గుర్తించి ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, వీరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని కోరుతూ సోమవారం కాటికాపరుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు నల్ల చొక్కా, తెల్ల పంచ ఎర్ర కండువా ధరించి పట్టుడు కర్రతో నిరసన ప్రదర్శనగా కలెక్టరేట్ చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి కాటికాపరుకలు న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎస్ జి కే ఎస్ జిల్లా అధ్యక్షులు బేగరి తిక్కప్ప అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండీ ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, డి విజయమ్మ, ఏపీ డీకేఎస్, ఏపీ సి వి ఎస్ జిల్లా కార్యదర్శులు బి కరుణాకర్, సుమాల అంతోని మాట్లాడారు. చనిపోయినది ఉన్నతుడైన పేదవాడైనా భేదభావం లేకుండా అంతిమ సంస్కారం నిర్వహించే కాటికాపరుల బతుకులను సంస్కరించాలన్న చిత్తశుద్ధి పాలకులకు లేకుండా పోయిందన్నారు. వృత్తి భద్రత కోసం అసెంబ్లీలో చట్టం చేసి వృత్తిదారులందరినీ నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ జి కే ఎస్ కౌతాళం మండల కార్యదర్శి వీరేష్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి రాజా రమేష్, మంత్రాలయం మండల కార్యదర్శి సురేష్, కల్లూరు మండల కార్యదర్శి మదన గోపాల్, ఆదోని మండల కార్యదర్శి యువరాజ్, కోసిగి మండల కార్యదర్శి ఫిలిప్, సి బెళగల్ మండల కార్యదర్శి నాగన్న, గూడూరు మండల కార్యదర్శి రవి, కోడుమూరు మండల కార్యదర్శి ప్రకాశం, క్రిష్ణగిరి మండల కార్యదర్శి బజారి, వెల్దుర్తి మండల కార్యదర్శి నాగరాజు, గోనెగండ్ల మండల కార్యదర్శి కరుణాకర్, కర్నూలు మండల కార్యదర్శి వెంకటేష్, ఓర్వకల్లు మండల కార్యదర్శి రామకృష్ణ, పెద్ద కడుబూరు మండల కన్వీనర్ ఈరన్న తదితరులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, యేసు రాజు, మారయ్య, తిమ్మన్న, అంజి, మారెప్ప, ఈశ్వరయ్య, అనిల్ తోపాటు కాటికాపరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక భేటీ





మనగళం, కర్నూలు సిటీ : ఏపీ యువమోర్చ వైస్ ప్రెసిడెంట్ ఆధిత్యను కర్నూలు జిల్లా బీజేపీ నాయకులు మంజునాథ్, కోటి యాధవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నూలు వచ్చిన ఆధిత్యను వారు కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కర్నూలు వచ్చిన టీటీడీ సభ్యుడు గుడిపల్లి భానుప్రకాష్ రెడ్డిని బీజేపీ నాయకులు మంజునాథ్, కోటి యాధవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆశ వర్కర్ కు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం పరామర్శ.

మన గళండోన్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్యాపిలి మండలం బోయిన చెరువుపల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ సుశీలను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం పరామర్శించారు.

జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆమె గత కొద్ది రోజుల క్రితం బోయిన చెరువుపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీని వైద్య పరీక్షల నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వస్తున్న క్రమంలో తీరా ఆసుపత్రి గేటు ఎదుట లోపలికి ప్రవేశిస్తున్న వారు ప్రయాణిస్తున్న ఆటోను గుత్తి వైపు నుండి వచ్చిన కారు ఢీకొన్న ప్రమాదంలో ఆశా వర్కర్ సుశీల తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.అప్పటినుండి కర్నూలులో చికిత్స తీసుకొని ప్రస్తుతం తాడిపత్రిలోని కుమారుని ఇంటి వద్ద ఉన్న ఆమెను సోమవారం ఆయన పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె కోలుకోవడానికి ఇంకా చాలా సమయం పట్టే అవకాశం ఉందని ప్రస్తుతం విరిగిన కాలికి మాత్రమే సర్జరీ చేశారని ఇంకా నడుము దగ్గర వెన్నెముకకు భుజము దగ్గర విరిగిన ఎముకలకు సర్జరీ చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి

మన గళం ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. సంపన్నులకే దడ పుట్టించేలా ప్రస్తుతం బంగారం రేట్లు పెరుగుతూపోతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,23,420కి చేరింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,10,700గా ఉంది. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ (%ఖూ స్త్రశీజ్ ంష్త్రబ్‌సశీషఅ%) కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర ఔన్సు 3,935 డాలర్లుగా నమోదైంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీపావళి నాటికి బంగారం ధర 10 గ్రాములు రూ.1.25 లక్షలకు చేరుకుంటుందని అంచనా. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. కిలో వెండి ధర రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.54 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# కోడుమూరు ఎమ్మెల్యే ఆదేశానుసారం బోయగిరి డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులు

మన గళం కోడుమూరు: ఈనెల మూడవ తారీఖున కోడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి కోడుమూరు గ్రామపంచాయతీని సందర్శించినప్పుడు పెద్ద బోయగిరి సమీపంలో డ్రైనేజీ కు సంబంధించినటువంటి సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆదేశించారు వారి ఆదేశాల అనుసరించి ఆ సమస్యను ఈరోజు పేరుకుపోయి ఉన్నటువంటి చెత్తను ట్రాక్టర్ల ద్వారా జెసిబి పెట్టి తొలగించారు అదేవిధంగా ప్లాస్టిక్ తో నిండినటువంటి డ్రైనేజీ కాలువలను కూడా జెసిబి ద్వారా క్లీన్ చేయించారు సమస్యను చెప్పగానే స్పందించి పనులు చేయించిన %ఎజూౕసశీ% రాముడుకు కోడుమూరు సర్పంచ్ భాగ్య రత్నమ్మకు పెద్ద బోయగిరి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు






# సంపాదకీయం

గురజాడకు ముందే ముత్యాలసరం

19వ శతాబ్దాన్ని క్షీణ యుగంగా తెలుగు సాహిత్య చరిత్రకారులు నిర్ణయించడం కారణంగా%-% ఆ శతాబ్ది సాహితీ ప్రాభవం అజ్ఞాతమై విస్మరణకు గురైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపన తర్వాత పీజీ విద్యార్థులకు వ్మాయ పాఠ్య ప్రణాళిక రూపొందించిన సాహితీవేత్తలు కూడా ఇదే అభిప్రాయం కలిగి ఉండటంతో ఈ భావన అలాగే స్థిరపడిపోయింది. 19వ శతాబ్దాన్ని క్షీణయుగంగా నిర్ధారించి నిర్దిష్టఅధ్యయనం, పరిశోధన చేయకపోవటంతో తెలుగు భాష ఎంతో సాహిత్య చరిత్రను కోల్పోయింది. ఇటీవల ఆధునిక సాహితీవేత్తలు, కవిపండిత విమర్శకులు కొందరు ఆ శతాబ్దిపై దృష్టి సారించారు. వారి కృషి వల్లనే ఆధునిక నవ్యయుగానికి సంబంధించిన బీజాలు 19వ శతాబ్దిలోనే పడ్డాయన్న సత్యం ఎట్టకేలకు వెలుగు చూసింది. ఈ దిశగా తన పరిశోధన ఎక్కుపెట్టిన వారిలో డా. ఆచార్య ఫణీంద్ర ముఖ్యులు. 20వ శతాబ్ది నవ్యకవితా మహావృక్షం ఒక్క మారుగా అవతరించలేదనీ, 19వ శతాబ్దిలో పడిన బీజాలు అంకురించాయనీ ఫణీంద్ర వివిధ దృక్కోణాలలో విస్తృత అధ్యయనం అనంతరం నిరూపించారు. ఆయన ఈ ఇతివృత్తంపై తన పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని 2008లో సమర్పించారు. ఆ సిద్ధాంత గ్రంథం 2024లో ప్రచురితమై పండితలోకంలో సంచలనం సృష్టించింది. 'క్షీణయుగం కాదు... ఉషోదయ యుగం (19వ శతాబ్ది తెలుగు సాహిత్య చరిత్ర)' పేరుతో ప్రచురితమైన ఈ గ్రంథంలోని ఆరవ అధ్యాయంలో, 11వ శతాబ్ది నుండి 19వ శతాబ్ది అంతం వరకు సంప్రదాయ పద్య ఛందస్సులతో కొనసాగిన తెలుగు కవిత్వం ఏవిధంగా కొత్త మలుపు తిరిగినదీ ఫణీంద్ర విశ్లేషించారు. 19వ శతాబ్ది తెలుగు కవిత్వంలో ఛందో నవ్యతను, నవ్య కవిత్వ యుగారంభంలో దారి ప్రభావాన్ని స్పష్టం చేసారు. రేవణూరి వెంకటార్యుడు 1810ప్రాంతంలో ఇంచుమించుగా ముత్యాలసరం ఛందస్సును తన 'శ్రీపాద రేణు ప్రభావం' అన్న కావ్యంలో ప్రయోగించారని, గురజాడ కంటే సుమారు వందేళ్ళకు పూర్వమే ఈ ఛందస్సు వుందని ఆధారాలతో ఫణీంద్ర రుజువు చేసారు. రేవణూరి వేంకటార్యుని ఛందస్సు పేరును తురంగ వృత్తంగా పేర్కొంటూ, రెండు ఛందస్సుల సామ్యాన్ని తన సిద్ధాంత గ్రంథంలో పరిశోధనా దృక్కోణంతో అవలోకింప చేసారు ఫణీంద్ర. ఈ వృత్తం గురజాడ ముత్యాలసరం ఛందస్సుకు ఆద్యరూపంగా పేర్కొన్నారు. గురజాడ కొత్తగా మాత్రా ఛందస్సుకు ముత్యాలసరం సృజించాడనే విషయం పూర్తిగా వాస్తవం కాదని నిరూపించారు. 1831 నాటి 'ఆంధ్రభారతి' పత్రికలో 'మేలుకొలుపు' అన్న గేయం ముత్యాలసర మిశ్రగతిలో వుందని సి. నారాయణరెడ్డి తన 'ఆధుని కాంధ్ర కవిత్వం - సంప్రదాయాలు ప్రయోగాలు' గ్రంథంలో ప్రస్తావించారు. గురజాడ రచన 'తోకచుక్క'కు ఒక ఏడాది ముందే 'మేలు కొలుపు' వచ్చింది. 'మేలుకొలుపు' గేయకర్త మంగిపూడి వేంకట కృష్ణ శర్మ అయివుండవచ్చని 'ఆధునికాంధ్ర గేయకవిత్వం'లో డా. జి. చెన్న కేశవరెడ్డి అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా ఫణీంద్ర పరిశోధన ప్రకారం 'రేవణూరి' కవి తురంగ వృత్తకావ్య ప్రభావం తదనంతర శతాబ్దిలోని నవ్యకవితారీతులపై పడి వుండవచ్చునని స్పష్టమవుతోంది.

1862లో జన్మించిన గురజాడ కాలం నాటి స్థితిగతులకు, మత సాహిత్యం వెల్లివిరిసిన రేవణూరి వేంకటార్యుని రోజులకు సంబంధం లేదు. గురజాడ 53ఏళ్ల జీవితకాలంలో గ్రాంథిక భాషావాదుల ప్రతిఘటనను ఎదుర్కొంటూ సంస్కరణాయుత తిరుగుబాటుతో ఎదురీదారు. తేటైన తల్లి నుడి కూర్చుకొని ముత్యాలసరాలు గుచ్చి వాడుక పలుకుబడితో తెలుగు పద్య మణిహారాన్ని గేయంగా అవతరింప చేసారు. ఆయన మాటలలో - ముత్యాలసరము ఒక వితత కవితా ఖని. ఆయన తన ముత్యాలసరం రచనా ప్రక్రియ మూలం గురించి వివరంగా ఎక్కడా చెప్పలేదు. "ఒక జాతి పార్శీ గజలు యొక్క నడకతో ముత్యాలసరం తెచ్చుటకు ప్రయ త్నించాను" అని మాత్రం లక్షణ వ్యాసంలో తెలిపారు. రేవణూరి వెంకటార్యుని అద్భుత సృష్టి తురంగ వృత్తం, 'వృషభగతి', 'హరిణగతి' ప్రాచీన జానపద గేయాల రగడల ఒరవడిలోనే సాగింది. గురజాడ అనంతరం తొలిశ్రేణిలో అబ్బూరి, బసవరాజు, దేవులపల్లి, కవికొండల, శ్రీశ్రీ ఎందరో గురజాడ అడుగుజాడలో ఈ ప్రక్రియ అనుసరించి నవ్య కవితా మహోదయాన్ని ఆహ్వానించారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం, సంఘ సంస్కరణ ప్రియత్వం, మానవతా విలువలు, జాతీయతా, దేశభక్తి మహదాశయంతో ముత్యాలసరాలు నాంది పలికింది. ఈ అద్భుత ప్రక్రియ సృష్టికర్త రేవణూరి వేంకటార్య కవి తెలుగుజాతికి చిరఃస్మరణీయులు.

## ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ



మనగళం, కల్లూరు: ఉలిందకొండ గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉలిందకొండ గ్రామ నాయకులు నాగేష్, ఏ.వీ రమణ, ఖాసి, బోయ వాల్మీకి సేవ సంఘం నాయకులు,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఉప సర్పంచ్ మృతి



మనగళం, పాణ్యం: పాణ్యం మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ బాషా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి షేక్ మహబూబ్ బాషా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

మనగళం, కోవెలకుంట్ల : కోవెవకుంట్ల పట్టణంలో సోమవారం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. పట్టణంలోని పుల్లారెడ్డి రేషన్ స్టోర్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో కరిమద్దల మురళీకృష్ణ, గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి గుండయ్య గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి గుండయ్య,ఎస్ మోహన్ రెడ్డి, పూజారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయండి

మనగళం, ఎమ్మిగనూరు : భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని ఐఎఫ్ టీయూ రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలోని అధికారి శ్రీకాంత్ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది కార్మికులు అనేక సంవత్సరాలు సుదీర్ఘకాలం పోరాడు సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించాలని ప్రయత్నాలు చేయడం దారుణమని, యథావిధిగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను భవన, ఇతర నిర్మాణ కార్మికులకు మాత్రమే వినియోగించాలని డిమాండ్ చేశారు. అలాగే 13 గంటల పనివిధానం రద్దు చేసి, 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు బాబు, మల్లికార్జున ,వెంకటేష్, నరేంద్ర,రఘు, మల్లేశప్ప తదితరులు పాల్గొన్నారు.




## దరఖాస్తులను గడువులోపు పరిష్కరించండి

మనగళం, నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన దరఖాస్తులను గడువులోపు నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని పీజిఆర్ఎస్ హాల్లో డీఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ బాధితులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించాలన్నారు. సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 2,017, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 539 ఉన్నాయని, గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ స్వీకరణ తక్కువ శాతం ఉందని, వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత క్షేత్రాధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

భూమిని ఆన్లైన్ లో ఎక్కించండి

గోస్పాడు మండలం, ఎం.చింతకుంట్ల గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.247, 232లో ఉన్న భూమిని ఆన్లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఆళ్లగడ్డ మండలం, జి.జంబులదిన్నె గ్రామానికి



చెందిన బి.శ్రీరామ్ తనకు సర్వే నెం.328/ఎ2లో రెండు ఎకరాలు, సర్వే నెం.328/బి2లో 0.40 ఎకరాలు ఉందని, అయితే ఆన్లైన్ లో 2.20 ఎకరాలు మాత్రమే చూపుతోందని వినతి పత్రం అందజేశారు. పాణ్యం మండలం ఎస్సీ కాలనీకి చెందిన నెరవాటి పుల్లమ్మ తన భర్త అనారోగ్యంతో మృతి చెందారని, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.

## క్యాష్ ఆన్ డెలివరీ విషయంలో అదనపు ఛార్జీలు

మనగళం, ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడిపోయారు. అయితే క్యాష్ ఆన్ డెలివరీ విషయంలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఓ వినియోగదారుడు సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీనిపై అనేక మంది స్పందించగా, ఈ విషయాన్ని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీరియస్‌గా తీసుకుంది.

ఛార్జీలను డార్క్ ప్యాటర్న్ గా పేర్కొంటూ, ఇది వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రవర్తన అని స్పష్టం చేసింది. దీనిపై విచారణ ప్రారంభమైందని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. వినియోగదారుల హక్కులు అణిచివేయబడకుండా ఉండేందుకు ప్రభుత్వం మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోందని తెలిపింది.

వెబ్‌సైట్లలో మనకు తెలియకుండా, గమనించకుండా ఫీజులు వేయడం లేదా మోసపూరితమైన డిజైన్‌లు రూపొందించి వినియోగదారులను తప్పుదోవ పట్టించడాన్ని డార్క్ ప్యాటర్న్ అంటారు. యూజర్లకు వారి అసలైన వాటిని నుంచి దూరం చేయడం, అకారణంగా అధిక ఛార్జీలు వసూలు చేయడం ఈ పద్ధతిలో భాగం. ఈ క్రమంలో ప్రస్తుతం క్యాష్ ఆన్ డెలివరీపై అదనపు ఛార్జీలను వసూలు చేయడం కూడా డార్క్ ప్యాటర్న్ అని నిపుణులు చెబుతున్నారు.

ఎంచుకున్నందుకు రూ.49 అదనంగా తీసుకున్నారని, పేమెంట్ హ్యాండ్లింగ్ పేరిట ఛార్జీలు వేశారని స్క్రీన్‌షాట్‌లు షేర్ చేస్తూ ఓ యూజర్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశాడు. ఇది చూసిన నెటిజన్లు అనేక రకాలుగా కామెంట్లు చేశారు. %జూణ% కూడా చెల్లుబాటు అయ్యే పేమెంట్ మోడ్. దీనికి అదనపు ఛార్జీలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

# ఆరోగ్య జీవిత బీమా పై పూర్తిగా జిఎస్టి రద్దు ప్రజలకు అవగాహన కల్పించిన ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి నాగరాజు



మన గళం కోడుమూరు: ఆరోగ్య జీవిత బీమా పాలసీలు తీసుకునే వారికి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నీ రద్దు చేసిందని కోడుమూరు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి నాగరాజు అన్నారు. సోమవారం కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య జీవిత బీమా ప్రీమియం పై జీఎస్టీ ని పూర్తిగా రద్దు చేసిందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రయోజనం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి స్లాబుల గురించి రోగులు సహాయకులకు వివరించారు. సవరించిన జిఎస్టి ధరలో భాగంగా ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ కొన్ని రకాల ఔషధాలపై జస్టి పూర్తిగా తొలగించారన్నారు దీనివలన పేద ప్రజలకు భారీగా వైద్య ఖర్చులు తగ్గుతాయని అన్నారు ప్రజలకు అందరికీ నాణ్యమైన అందుబాటు ధరల్లో వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్య దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి సిపిఐ డిమాండ్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,రెవెన్యూ - వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరానికి రూ: 50,000/- లు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు డిమాండ్ చేశారు సోమవారం కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం సీపీఐ - ఏ. పి. రైతు సంఘం ల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఈ ధర్నా అధ్యక్షతన శేషు వహించగా

ఈ ధర్నా కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కు కర్నూలు జిల్లా రైతాంగం అతలాకుతలం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో విస్తారంగా రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని, అయితే దురదృష్టవశాత్తు అధిక వర్షాలు కారణంగా పంటలు చేతికి రాకుండా పూర్తిగా దెబ్బతిన్నాయని,దాంతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కారణంగా పంట పొలాల్లో నీళ్లు నిలిచిపోవడంతో పంటలు పూర్తిగా కుళ్లి పోయావని, ఏ రైతును కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పత్తి, టమోటా, ఉల్లి, కంది, ఆముదం, మిర్చి, కొర్ర, సజ్జ, వేరుశనగ తదితర పంటలు విస్తృతంగా సాగు చేసారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వంకలు- వాగులు దగ్గర చుట్టుపక్కల దెబ్బ తిన్న పంట పొలాలను మాత్రమే అంచనా వేయమని రెవెన్యూ- వ్యవసాయ శాఖల అధికారులు ను అదేశించిందని ,ఇది కరెక్టు కాదని ఆయన అన్నారు. మొత్తం పంట పొలాలు నీట మునిగిపోతే వంక, వాగుల చుట్టు పక్కల పొలాలను పరిశీలించడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. నష్టం జరిగిన ప్రతి పంట పొలంను రెవిన్యూ, వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చూడాలని అప్పుడే అధికారులుకు ఎంత నష్టం జరిగిండే విషయం తెలుస్తుందని ఆయన అన్నారు.

అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్లపై పరపోసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని అందుకోసం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు వలన రైతులందరికీ న్యాయం జరగదని, కేవలం వాగులు, వంకలు చుట్టు పక్కల ఉన్న పొలాల రైతులకు మాత్రమే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి పొలాన్ని పరిశీలించి నష్టపోయిన ప్రతిరైతుకు నష్టపరిహారం చెల్లించాలని అప్పుడే రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.

నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించెంత వరకు సీపీఐ




ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దిలేటి దుబ్బన్న శ్రీనివాసులు గ్రామ రైతులు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలు సత్తెనపల్లిలో జరుగుతున్న సందర్భంగా ఆరు ఏడు తేదీలలో రెండు రోజులపాటు జరిగే మహాసభలు చేనేత కార్మికుల స్థితిగతులపై చర్చించుకుంటారని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజు అన్నారు చేనేత రంగం ఇప్పటికే చాలా కుదేలు అయిందని ఈ రంగాన్ని ఆదుకోవాల్సినటువంటి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది మనిషి మనుగడ కొనసాగాలంటే కూడు గుడ్డ ఇవి రెండు చాలా ముఖ్యమైనవి అలాంటిది రైతన్న నేతన్న చాలా ఇబ్బందుల్లో ఉన్నారు పండించిన పంట గిట్టుబాటు ధర లేక వేసిన చీరలకు మార్కెటింగ్ సౌకర్యం లేక జిఎస్టి భారంతో తెచ్చుకున్న అప్పులు కట్టలేక కుటుంబాలను పోషించలేక రైతులు చేనేతలు ఆత్మహత్య చేసుకుంటున్నారు రాబోయే రోజుల్లో చేనేత కార్మికులందరూ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహా సభ పిలుపునిస్తుంది ఈ కార్యక్రమంలో లక్ష్మన్న గఫూర్మియా వీరన్న కాలప్ప ఎల్లేష్. కృష్ణ బుడ్డప్ప కరేశంకర్ మునుస్వామి ఆదెన్న దస్తగిరి టైలర్ లక్ష్మన్న సురేంద్ర కర్నూలు జిల్లా నుండి 15 మంది ప్రతినిధులు పాల్గొన్నారు



# అనుమతి లేని టపాకాయల నిలువలపై పోలీసుల పోలీసులు దాడులు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని అనుమతులు లేని టపాకాయల గోదాము పై పోలీసులు దాడులు జరిపారు. సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు కోడుమూరు సీఐ తబ్రేజ్ నేతృత్వంలో కోడుమూరు ఎస్సై డివైస్ స్వామి అనుమతులు లేని టపాకాయల నిలువలు ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా సుమారు 4 లక్షల రూపాయల విలువైన టపాకాయలను సీజ్ చేశారు టపాకాయలు విక్రయించే ప్రతి వ్యక్తి లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తీవ్ర చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు

# వన్యప్రాణుల వారోత్సవాలు





మనగలం : సున్నిపెంట ఆంధ్రప్రదేశ్ వన్యప్రాణుల వారోత్సవాలు అక్టోబర్ 2 నుండి 8 వరకు జరుగుతాయని శ్రీశైలం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరమేశులు తెలిపారు.

వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా నా సున్నిపెంట గ్రామంలోని మేదర్ క్యాంపు నందు గ్రామ ప్రజలకు వన్యప్రాణుల గురించి మరియు అడవి పరిరక్షణ గురించి వారికి అవగాహన కలిగించారు అలాగునీ వాళ్లతో ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది . సున్నిపెంట గ్రామంలోని %ఙఅంఏశీఎ% స్కూల్ నందు విద్యార్థి విద్యార్థులకు వన్యప్రాణుల గురించి మరియు వన్యప్రాణుల వారోత్సవాల గురించి మరియు అడవిని ఎలా పర్యవేక్షించాలో వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ బషీర్ అహ్మద్ , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె. మదన్ కుమార్, జై రాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, దర్గయ్య, పి. శ్రీరాములు, పి. సలామల్ల, అటవీ శాఖ సిబ్బంది, విషెడం స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పెళ్లికి వెళ్లి వస్తు బైక్ అదుపు తప్పి యువకుడు మృతి



మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె రూరల్ నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామం సమీపం లో ఉన్న మలుపు వద్ద అదుపు తప్పి ఎస్సార్ బీసీ కాలువలో పడి చాకలి నరేష్(20)మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.

నందివర్గం ఎస్సై వెంకటసుబ్బయ్య కథనం మేరకు నందివర్గం గ్రామానికి చెందిన మృతుడు నరేష్ చెరువుపల్లె లో పెళ్లి చూసుకొని తిరిగి స్వగ్రామానికి బైక్ పై వస్తూ చెరువుపల్లె - నందవరం గ్రామాల మధ్య ఉన్న మలుపు వద్ద బైక్ పై వస్తూ అదుపు తప్పి ఎస్ఆర్బీసీ కాలువలో కి దుసుకపోవడం జరిగింది.

ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నందివర్గం పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నరేష్ మృతదేహాన్ని బనగానపల్లె ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గ%శీ% ఎస్సై వెంకటసుబ్బయ్య విలేకరులకు తెలిపారు.

# యాగంటి దర్శించుకున్న దక్షిణ కొరియా వాసులు



మన గళం బనగానపల్లె : యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామిని సోమవారం దక్షిణ కొరియా వాసులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ పలు ప్రదేశాలను దర్శించుకుంటూ యాగంటి కి వచ్చినట్లు దక్షిణ కొరియా వాసులు తెలిపారు.

మంగళవారం
07 - 10 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## అది మా ప్లాన్‌లో లేదు కానీ... అలా జరిగిపోయింది



మన గళం, సినిమా : నేషనల్ క్రష్ రష్మిక పేరు రెండు రోజులుగా సోషల్ మీడియాలో మార్మోగిపోతుంది. విజయ్ దేవరకొండతో ఆమె నిశ్చితార్థం జరిగిందంటూ సన్నిహిత వర్గాలు చెప్పడం, మరో పక్క ఆమె నటించిన సినిమాలు విడుదలకు సిద్ధం కావడంతో సోషల్ మీడియాలో ఆమె గురించి చర్చ ఎక్కువగా ఉంది. అధికారికంగా కాకపోయిన నిశ్చితార్థం వార్త బయటకు రాగానే ఎక్స్‌లో ఆమె ట్రెండింగ్‌లోకి వెళ్లింది. తాజాగా ఆమె ఇన్‌స్టాలో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా విడుదలైన 'థామా' సాంగ్ గురించి ఆమె పోస్ట్‌లో వివరించారు. ఇటీవల ఈ సినిమా నుంచి 'నువ్వు నా సొంతమా' అనే పాట విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో రష్మిక గ్లామర్, డ్యాన్స్ మూమెంట్స్‌తో ఫ్లోర్ దద్దరిల్లేలా చేసింది. ఈ పాట ఎలా కార్యరూపం దాల్చిందో, దాని వెనకున్న ఆసక్తికర విషయాలు చెబుతూ పోస్ట్ పెట్టారు. 'మేము దాదాపు 12 రోజుల పాటు ఓ ప్రదేశంలో షూటింగ్ చేశాం. ఆ చివరిరోజు మా దర్శకనిర్మాతలకు ఓ ఆలోచన వచ్చింది. 'ఈ ప్లేస్ ఇంత బాగుంది కదా మనం ఇక్కడ సాంగ్ షూట్ ఎందుకు చేయకూడదు' అన్నారు. అనుకోకుండా వచ్చిన ఆ ఆలోచన అందరికీ నచ్చింది. ఆ లొకేషన్ నాకు కూడా నచ్చింది. దీంతో 3-4 రోజుల్లో మేం రిహార్సిల్స్ చేసి 'నువ్వు నా సొంతమా' చిత్రీకరణ చేశాం. సాంగ్ చిత్రీకరణ పూర్తయ్యాక అందరం ఆశ్చర్యపోయాం. ప్లాన్ చేసిన వాటికంటే ఇది చాలా బాగా వచ్చింది. ఈ పాటను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు' అని రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న చిత్రమిది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ సినిమా ఇది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'సింగారి' సందడి మొదలైంది




మన గళం, సినిమా : హీరోప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ 'డ్యూడ్'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' వంటి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా విడుదలైన 'బూమ్ బూమ్, బాగుండు పో' సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'సింగారి' సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ స్వర పరచి పాడారు. ఎనర్జిటిక్ బీట్స్, క్యాచీ లిరిక్స్, యూత్ ఎనర్జీ ఈ సాంగ్‌ని ఒక ఫన్ ప్యాకేజ్‌లా మార్చేశాయి. రామజోగయ్య శాస్త్రి రాసిన ఆకట్టుకునే లిరిక్స్ సాంగ్‌కి అదనపు ఉత్సాహం తీసుకొచ్చింది. ఫన్‌ఫుల్‌గా వినిపించే ఈ ట్రాక్ అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రదీప్ అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో సాగే సన్నివేశాలు పాటకు మరింత మజాను తెచ్చాయి. సాయి అభ్యంకర్ తన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్ మ్యూజిక్ తోనే మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశాడు. ఇప్పటికే అన్ని భాషల యువతరంలో సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి. ఈనెల 17న దీపావళి సందర్భంగా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. రోహిణి మొల్లెటి, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఈఓ : చెర్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేని, సంగీతం: సాయి అభ్యంకర్.

## అందాలతో గత్తరలేపుతున్న అనన్య..




మన గళం, సినిమా : ఇండస్ట్రీలో రాణిస్తున్న తెలుగమ్మాయిల్లో ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యకంగా చెప్పుకోవాలి.. నటిగా ఒకొక్క మెట్టు ఎక్కుతూ వస్తుంది అందాల భామ అనన్య నాగళ్ల. సినిమాలపై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ మానేసింది అందాల భామ అనన్య నాగళ్ల. షార్ట్ ఫిల్మ్ తో మరో కొత్త జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ అనతికాలంలోనే తెలుగు నాట క్రేజీ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే, మరోవైపు సహాయనటిగా ఇతర హీరోయిన్స్ చిత్రాల్లోనూ మెప్పిస్తోందీ ఈ చిన్నది. తొలి సినిమాతోనే నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమాలో కీలక పాత్రలో కనిపించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత అనన్య క్రేజ్ పెరిగిపోయింది. దాంతో అనన్యకు వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు చేతినిండా సినిమాలతో యమా బిజీగా మారిపోయింది. అయితే అనన్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తుంది కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోవడం లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తుంది కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోవడం లేదు. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అనన్య తన బర్త్ డే ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి.

## అసలు రహస్యం చెప్పిన రాశి ఖన్నా



మన గళం, సినిమా : తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్న నటి రాశి ఖన్నా తన ఫిట్‌నెస్ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బరువు తగ్గేందుకు చాలామంది కఠినమైన డైట్ నియమాలు పాటిస్తుంటే, తాను మాత్రం ఇష్టమైన ఆహారాన్ని వదులుకోకుండానే స్లిమ్‌గా మారానని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ వెనుక ఉన్న రహస్యాన్ని రాశి వివరించారు. చిన్నప్పటి నుంచి తాను ఆహారాన్ని బాగా ఇష్టపడతానని, పరాఠాలు వంటివి ఎక్కువగా తినడం వల్ల కాస్త బొద్దుగా ఉండేదాన్నని రాశి గుర్తుచేసుకున్నారు. "సినిమాల్లోకి అడుగుపెట్టాక, తెరపై అందంగా కనిపించాలంటే ఫిట్‌గా ఉండటం తప్పనిసరి అని అర్థమైంది. నాక్కూడా నేను లావుగా కనిపిస్తున్నాననిపించింది. అందుకే బరువు తగ్గాలని నిర్ణయించుకున్నాను" అని ఆమె తెలిపారు. అయితే, ఆరోగ్యాన్ని పణంగా పెట్టకుండా, నెమ్మదిగా బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తన డైట్ గురించి మాట్లాడుతూ, "బరువు తగ్గే క్రమంలో నేను నా ఆహారపు అలవాట్లను మార్చుకోలేదు. చిన్నప్పటి నుంచి ఏవి తింటూ పెరిగానో, అవే ఇప్పటికీ తింటున్నాను. కానీ, ఒకేసారి ఎక్కువగా తినకుండా, కొద్ది కొద్దిగా తినడం అలవాటు చేసుకున్నాను. ఈ చిన్న మార్పు వల్లే ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ బరువును అదుపులో ఉంచుకోగలుగుతున్నాను" అని రాశి ఖన్నా వివరించారు. ఫిట్‌నెస్ కోసం రోజూ క్రమం తప్పకుండా జిమ్‌కు వెళ్లడం తన జీవితంలో ఒక భాగమైపోయిందని ఆమె అన్నారు. "ప్రతిరోజూ వర్కౌట్లు, యోగా చేయడం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా చాలా దృఢంగా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు. ఇటీవల సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'యోధ' చిత్రంలో నటించిన రాశి, ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

## గ్యాంగ్‌లీడర్ కాంబో రిపీట్.. నానితో సుజిత్ క్రేజీ ప్లాన్..!





మన గళం, సినిమా : నాని టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం గ్యాంగ్ లీడర్. ఈ మూవీలో ప్రియాంకా అరుళ్‌మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ కోలీవుడ్ భామ గ్యాంగ్ లీడర్‌తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్ తెచ్చుకోగా.. ప్రియాంకా అరుళ్‌మోహన్‌కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. కాగా ఇప్పుడీ క్రేజీ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందా..? అంటే అవుననే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. నాని, ప్రియాంకా అరుళ్ మోహన్ మరోసారి కలిసి నటించబోతున్నారన్న వార్త ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఓజీ డైరెక్టర్ సుజిత్ డైరెక్షన్‌లో నాని హీరోగా సినిమా వస్తుందని తెలిసిందే. ఈ ప్రాజెక్టులో నాని, ప్రియాంకా అరుళ్ మోహన్ రెండోసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారని ఓ క్రేజీ గాసిప్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే ప్రియాంకా అరుళ్ మోహన్ తో డిస్కషన్స్ పూర్తయ్యాయని.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని నెట్టింట చర్చ నడుస్తోంది. నాని-సుజిత్ సినిమా ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన విషయం తెలిసిందే. నానితో చేయబోయే ఈ చిత్రం ఓజీని బీట్ చేసే విధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట సుజిత్. నానిని ఇదివరకెన్నడూ చూడని విధంగా నయా అవతార్‌లో చూపించాలాని సుజిత్ గట్టిగా ఫిక్సయినట్టు ఇన్‌సైడ్ టాక్. మరి అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే నాని-ప్రియాంకా అరుళ్ మోహన్ త్వరలోనే మళ్లీ సందడి చేయనుందన్నమాట. ప్రస్తుతానికి పుకారుగానే ఉన్నా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మేకర్స్. నాని ప్రస్తుతం దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే.

# రెండు మ్యాచుల్లో ఓడిన పాకిస్థాన్ కు మరో షాక్

మన గళం, మహిళల వన్డే వరల్డ్ కప్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన పాకిస్థాన్ కు మరో షాక్. ఆ జట్టు టాపార్డర్ బ్యాటర్ సిద్రా అమిన్ పై అంతర్జాతీయ క్రికెట్ మండలి చర్యలు తీసుకుంది. భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో తను ఐసీసీ నియమావళిని ఉల్లంఘించడమే అందుకు కారణం. మ్యాచ్ అనంతరం రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్ పాక్ బ్యాటర్‌పై ఐసీసీకి ఫిర్యాదు చేసింది. విచారణలో అమిన్ లెవల్ 1 తప్పిదానికి పాల్పడినట్టు గుర్తించారు. దాంతో.. ఆమెకు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించారు. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో భారత్ పోరాడగలిగే స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు ఆదిలోనే పేసర్ క్రాంతి గౌడ్ షాకిచ్చింది. 20 పరుగులకే రెండు వికెట్లు పడిన దశలో క్రీజులోకి వచ్చిన అమిన్ జట్టును గెలిపించేందుకు విశ్వ ప్రయత్నం చేసింది. నటాలియా పర్వేజ్‌తో 68 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. స్వీప్ షాట్లతో అలరించిన అమిన్ అర్ధ శతకంతో ఆశలు రేపింది. కానీ, స్నేహ్ రానా వేసిన 40వ ఓవర్లో ఐదో బంతిని స్వీప్ షాట్ ఆడగా అక్కడే కాచుకొని ఉన్న భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ముందుకు డైవ్ చేస్తూ క్యాచ్ అందుకుంది. అంతే.. టీమిండియా ప్లేయర్లు సంబురాల్లో మునిగిపోగా.. వికెట్ పడిన కోపం, ఆదవేదనతో ఆమె తన బ్యాటును పిచ్‌మీద గట్టిగా కొట్టింది.



# గుకేశ్ కింగ్ పావును జనంలోకి విసిరేసిన నకమురా..



మన గళం, టెక్సాస్: అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన చెస్ టోర్నమెంట్‌లో ఓ విభిన్న ఘటన చోటుచేసుకున్నది. అమెరికా టీమ్ ప్లేయర్ హికారు నకమురా మ్యాచ్ గెలిచిన తర్వాత చెస్ వరల్డ్ చాంపియన్ డి గుకేశ్‌కు చెందిన కింగ్ పావును తీసుకుని జనంలోకి విసిరేశాడు. ఈ ఘటన పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. గుకేశ్‌కు చెక్ పెట్టిన తర్వాత నకమురా ఆ ఆనందంలో ప్రత్యర్థి కింగ్ పావును తీసుకుని ప్రేక్షకుల్లోకి విసిరేశాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ వ్లాదిమిర్ క్రామ్నిక్ ఈ ఘటనను సోషల్ మీడియాలో ఖండించారు. అయితే మ్యాచ్ ముగిశాక కింగ్ పావును జనంలోకి విసిరేయాలని టోర్నీ నిర్వాహకులు ప్లాన్ చేసినట్లు తెలిసింది. కేవలం ఎంటర్‌టైన్మెంట్ కోసమే ఆ స్టంట్ చేసినట్లు చెబుతున్నారు. షో చేయడానికి అలా కింగ్ పావును విసిరేశామని, దీంట్లో అమర్యాదగా ప్రవర్తించినట్లు ఏమీ లేదని చెస్ నిపుణుడు లెవీ రోజ్మాన్ తెలిపారు. నకమురా కూడా తన యూట్యూబ్ ఛానల్‌లోఈ ఘటనపై స్పందించారు. చాన్నాళ్లుగా చెస్ ఆడుతున్నామని, సెలబ్రేషన్స్ దీనిలో భాగమే అని, చదరంగం ఆడడం అంటే అదో ఒంటరి జాబ్ లాంటిందని, భారతీయ ఆటగాళ్లు కూడా ఎంజాయ్ చేశారని నకమురా తెలిపారు.

# రోహిత్ శర్మను తప్పించడం వెనుక కారణం అదేనా?

మన గళం, టీమిండియాకు నాయకత్వం వహించిన వారిలో రోహిత్ శర్మ ఎన్నో గుర్తుండిపోయే విజయాలు అందించాడు. రోహిత్ సారథ్యంలోని టీమిండియా 2023 ప్రపంచకప్ ఫైనల్‌కు వెళ్లింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ సాధించింది. వన్డేల్లో రోహిత్‌కు మంచి రికార్డ్ ఉంది. దీంతో 2027లో జరుగబోయే ప్రపంచకప్ వరకు టీమిండియా వన్డే సారథ్యం రోహిత్‌దేనని అందరూ అనుకున్నారు. అయితే సెలక్టర్లు అందరికీ షాకిచ్చారు. ఈ నెలలో ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. రోహిత్‌ను సారథ్యం నుంచి తప్పించడంపై తీవ్ర విమర్శలు మొదలయ్యాయి. రోహిత్‌ను అవమానించారని అతడి అభిమానులు ఆరోపిస్తున్నారు. అయితే టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన మాత్రం భిన్నంగా ఉందట. రాబోయే కాలంలో టెస్ట్, వన్డే, టీ-20 సారథ్య బాధ్యతలను పూర్తిగా గిల్‌కే అప్పగించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోందట. మూడు ఫార్మాట్లకు ఒకరే కెప్టెన్ అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం మంచిగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నారట. ఒక్కో ఫార్మాట్‌కు ఒక్కో కెప్టెన్ ఉంటే టీమ్ కల్చర్ దెబ్బతింటుందనేది మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది. రోహిత్ శర్మ ఫామ్‌ను కాపాడుకోవడం చాలా ముఖ్యమని, అతడు నాయకుడిగా ఉంటూ బ్యాటర్‌గా రాణించలేకపోతే అయోమయం నెలకొంటుందని మేనేజ్‌మెంట్ అనుకుంటోంది . రోహిత్, కోహ్లీలను రెండేళ్ల తర్వాత జరిగే వన్డే ప్రపంచకప్ వరకు కాపాడుకోవాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించుకుందట. అందుకే వారిపై అదనపు బాధ్యతలు పెట్టకూడదని భావించి ఈ నిర్ణయం తీసుకుందట.



# టైటాన్స్ ఆల్‌రౌండ్ షో



మన గళం, చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం చెన్నై వేదికగా యూపీ యోధాస్‌తో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 40-35తో గెలిచింది. టైటాన్స్ ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. విజయ్ భరత్ 14 పాయింట్లతో సూపర్-10 సాధించడంతో పాటు పీకేఎల్‌లో 700 రైడ్ పాయింట్ల మైలురాయికి చేరుకున్నాడు. మరో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 33-29తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది.

# శ్రియాన్షికి తొలి సూపర్ టైటిల్

మన గళం, అల్ ఐన్ (యూఏఈ): తెలుగమ్మాయి శ్రియాన్షి వలిశెట్టి కెరీర్‌లో తొలి బీడబ్ల్యూఎఫ్ సూపర్ 100 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం ముగిసిన అల్ ఇన్ మాస్టర్స్ మహిళల సింగిల్స్ ఫైనల్లో హైదరాబాద్ యువ షట్లర్ శ్రియాన్షి 15-21, 22-20, 21-7తో భారత్‌కే చెందిన తస్నీం మీర్‌పై గెలిచింది. హొరాహొరీ పోరులో తొలి గేమ్ ఓడిన శ్రియాన్షి..తర్వాతి రెండు గేముల్లో సత్తా చాటి విజేతగా నిలిచింది.



# చివరిరోజు 4 పతకాలు, ప్రపంచ పారా అథ్లెటిక్స్ మొత్తంగా భారత్ ఖాతాలో 22 మెడల్స్

మన గళం, న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 22 పతకాలు (6 స్వర్ణ, 9 రజత, 7 కాంస్య) సాధించి పదో స్థానంలో నిలిచింది. పోటీలకు చివరి రోజైన ఆదివారం మరో మూడు రజతాలు, కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి. సిమ్రన్ శర్మ, ప్రీతి పాల్ చాంపియన్‌షిప్‌లో రెండో పతకాన్ని సొంతం చేసుకొన్నారు. మహిళల 200 మీటర్ల టీ12 ఫైనల్లో సిమ్రన్ 24.46 సెకన్ల టైమింగ్‌తో రజతం సాధించింది. ఇప్పటికే 100 మీ. టీ12 కేటగిరీలో సిమ్రన్ స్వర్ణం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇక, మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో 14.33 సెకన్లలో రేస్ పూర్తి చేసిన ప్రీతి రజతం దక్కించుకొంది. ఇదివరకే 200 మీ. టీ35 రేస్‌లో పాల్ కాంస్యం సాధించింది.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 కేటగిరీలో 45.46 మీటర్ల దూరం విసిరిన నవ్‌దీప్ రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. పురుషుల 200 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 23.60 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించాడు. బ్రెజిల్ 44 (15 స్వర్ణ, 20 రజత, 9 కాంస్య) పతకాలతో టాప్‌లో నిలవగా.. చైనా 52 (13-22-17), ఇరాన్ 16 (9-2-5) మెడల్స్‌తో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి



# ప్రపంచ కప్ 2027కు ముందు బీసీసీఐ విరాట్, రోహిత్‌లకు అల్టిమేటం..



మన గళం, భారత క్రికెట్‌లో పెద్ద మార్పుల పర్వం నడుస్తోంది. మొదట కెప్టెన్సీ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించబడ్డాయి. ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. భారత క్రికెట్‌లో ప్రస్తుతం చాలా మార్పులు కొనసాగుతున్నాయి. కెప్టెన్సీ బాధ్యతలను యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించిన తర్వాత, ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత సీనియర్ ఆటగాళ్లు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 జట్టు ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. ఈ వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. మెయిన్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న జరిగిన మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో సెలక్షన్ ప్రాసెస్ పూర్తిగా ప్రదర్శన ఆధారితంగా ఉంటుందని స్పష్టం చేశారు. “ప్రతి ఆటగాడికీ ఒకే రూల్ వర్తిస్తుంది. ఆటగాళ్లు అంతర్జాతీయ విధుల్లో లేనప్పుడు వారు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలి” అని అగార్కర్ గట్టిగా చెప్పారు. కేవలం పేరు, లేదా ఎక్స్?పీరియన్స్ మాత్రమే కాకుండా, మైదానంలో ఇటీవల చేసిన ప్రదర్శన మాత్రమే ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుందని అగార్కర్ తెలిపారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు జాతీయ జట్టులోకి ఎంపిక కావడానికి ముఖ్యమైన ప్రాతిపదిక అవుతాయని ఆయన నొక్కి చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్‌లు తరచుగా విశ్రాంతి పేరుతో కొన్ని అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉండేవారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్‌లకు కూడా దూరంగా ఉండేవారు.. కానీ యువ ఆటగాళ్లు తమ స్థానాల కోసం దేశవాళీ టోర్నీల్లో కష్టపడేవారు. అయితే ఇప్పుడు బీసీసీఐ ఈ విధానానికి చెక్ పెట్టింది. ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా సరే, దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని బోర్డు స్పష్టం చేసింది. ఈ కఠిన వైఖరి భారత జట్టులో క్రమశిక్షణను పెంచడానికి, పోటీ వాతావరణాన్ని సృష్టించడానికి ఉద్దేశించబడింది. ప్రపంచ కప్ 2027 టోర్నమెంట్‌లో ఆడాలంటే విరాట్, రోహిత్‌లు ఇప్పుడు తమ ఆటతో తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుండి రిటైర్ అయినందున, వారి పూర్తి దృష్టి వన్డే ఫార్మాట్‌పై మాత్రమే ఉంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310